



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

Our News Our World

మన అక్షరం - మన ప్రపంచం

సంపుటి : 3 | సంచిక : 245 | మే 2 శనివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

9490056011,9603969335


## కమలాపూర్ మండలంలో

# పరుగులు తీసిన ఎక్సైజ్, పోలీసులు

## బెల్ట్ షాపులపై భారీ దాడులు..

## వేలల్లో మద్యం స్వాధీనం




వేలల్లో మద్యం స్వాధీనం




**బెల్ట్ షాపుల యజమానులకు అసలు అండదండ ఎవరు?**

**పరిమితికి మించి** బెల్ట్ షాపులకు అమ్మకాలు చేస్తున్న వైన్ షాపులు

**చూసి చూడనట్టు** వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**ముగ్గురిపై కేసులు** నమోదు చేసిన ఎక్సైజ్, పోలీసులు

**ఇతర గ్రామాల్లోనూ** దాడులు కొనసాగుతాయి: అధికారుల హెచ్చరిక

**స్వాధీనం చేసిన మద్యం**
- 4680 విస్కీ సీసాలు
- 5850 లీటర్ల బీరు

### వివరాలు

మండలంలో అక్రమ మద్యం విక్రయాలపై "మన దునియా" పత్రికలో వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో ఎక్సైజ్, పోలీసు అధికారులు అప్రమత్తమై విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించారు. బెల్ట్ షాపులపై జరిగిన ఈ దాడుల్లో భారీగా మద్యం పట్టుబడింది.కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఒకేసారి చేపట్టిన తనిఖీల్లో సుమారు 4680 విస్కీ సీసాలు, 5850 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకున్నారు . ఈ కేసులో ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేశారు.మరిపెల్లిగూడెం, గూడూరు గ్రామాల్లో నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో కల్తీ మద్యం నిల్వలను సీజ్ చేశారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కంకటి సూర్యం, పోరండ్ల, కుమారస్వామి, జక్కుల, పున్నం అనే వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా బెల్ట్ షాపులపై దాడులు కొనసాగుతాయని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజల్లో ఆగ్రహం, ప్రశ్నల వర్షం,

వార్తాపత్రికల్లో కథనాలు వస్తే తప్ప అధికారులు స్పందించరా?" అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధిక ధరలకు మద్యం అమ్ముతూ సామాన్య ప్రజలను దోపిడీ చేస్తున్న బెల్ట్ షాపుల యజమానులపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకే గ్రామంలో పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు నడుస్తుండటం పరిస్థితి తీవ్రతను చూపుతోంది.ఈ అక్రమ దందాకు ఎవరి అండదండలు ఉన్నాయి?", "వీరికి సహకరిస్తున్న అధికారులు ఎవరు? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. దీనిపై అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.కుటుంబల పై ప్రభావం బెల్ట్ షాపుల విచ్చలవిడిగా వ్యాపారం కారణంగా గ్రామాల్లో కుటుంబ జీవనం దెబ్బతింటోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మద్యం వ్యసనం పెరిగి కుటుంబాల్లో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు ఎక్కువవుతున్నాయని చెబుతున్నారు,అధికారులు నిజంగా కఠిన చర్యలు తీసుకుంటారా? లేదాడ మళ్లీ ఈ వ్యవహారం గాలికి వదిలేస్తారా? మండల ప్రజలు మాత్రం కఠిన చర్యలకే ఎదురు చూస్తున్నారు.

# గాయపడిన పులి గర్జించిన వేళ...

మళ్లీ ఆవిష్కృతమైన "టిఆర్ఎస్"..

తెలంగాణ రాష్ట్ర సేనగా మార్చుకున్న కవిత..

బీఆర్ఎస్ లో సెగలు పుట్టిస్తున్న "టిఆర్ఎస్"..

షాద్ నగర్ నియోజక వర్గంలో ఆడపడుచు పార్టీపై ఆసక్తి కనరపరుస్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు..?

షాద్ నగర్ లో సామాన్య జనాల్లోనూ పార్టీకి కనిపిస్తున్న ఆదరణ..

"బిఆర్ఎస్" కు పొంచి ఉన్న "టిఆర్ఎస్" ప్రమాదం

టిఆర్ఎస్ వైపు బడా నేతల చూపు..?



# ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే: కేటీఆర్ చురక

ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచడం అలవాటుగా మారిందని విమర్శ

కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డికి పట్టడం లేదన్న కేటీఆర్

రాహుల్ గాంధీ ఆటో ఎక్కితే, ఆ డ్రైవర్ తన రెండు ఆటోలు అమ్ముకున్నాడని వ్యాఖ్య

ఎన్నికలు పూర్తికాగానే పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి అలవాటుగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్



# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర... తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ

మూడు నెలల కాలంలో 81 శాతం పెరిగిందన్న రాహుల్ గాంధీ

ఈ ధర పెంపు ఎన్నికల బిల్లు అని చురక

రూ.993 పెరగడమంటే ఒకరోజులో నమోదైన అత్యధిక పెరుగుదల అన్న రాహుల్ గాంధీ



# రైతుల అగచాట్లు

సొసైటీలకు లేని పాలకవర్గాలు ఇష్టారాజ్యంగా పలువురు అధికారులు

ధాన్యం కొనుగోళ్లలో రైతుల అరిగోస కాంటాలు పెట్టడంలో, తరలించడంలో మీనమేషాలు

అన్లోడింగ్కు కూడా ప్రాధేయపడాల్సిందే..

**నిజామాబాద్ ప్రతినిధి(1 మే),మన దునియా**

రైతులకు రానీలు పండించడం ఒకెత్తయితే వాటిని విదో ఎత్త అవుతుంది. చేతికొచి వంటకు సకాలంలో కాంటా వేయించి వైదలకు తరలించి చేయించడానికి అగచాట్లు పరార్తి వచ్చింది. దీనికి తోడు సొసైటీలకు పాలకవర్గాలు సైతం వర్గాలు లేకపోవడంతో పలు చోట్ల అధికారులు. పర్యవేక్షణ కొరవడింది. ఈ క్రమంలో వాతావరణమార్యులతో రైతులు అంటిన చెందుతున్నారు. సొసైటీలో



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన మేడే గిఫ్ట్ ఇదే: కేటీఆర్ చురక

(మొదటి పేజీ తరువాయి)

ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. 80 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా కమర్షియల్ సిలిండర్ గ్యాస్ ధరలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ మేడే కానుకగా హోటల్ కార్మికులకు ఇచ్చిన బహుమతి కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచడమేనని ఎద్దేవా చేశారు. మోదీ పాలనలో రూపాయి పాతాళానికి పడిపోతుంటే, సిలిండర్ ధరలు ఆకాశాన్నంటుతున్నాయని మండిపడ్డారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జెండాను కేటీఆర్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్మికుల సంక్షేమం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు. సిగాచీ పరిశ్రమలో కార్మికులు ప్రమాదంలో చనిపోతే వారికి ఇప్పటి వరకు పరిహారం అందలేదని అన్నారు. ఎన్నికలకు ముందు ఆయన దానవీర శూరకర్ణలా మాట్లాడారని, ఎన్నికలు అయ్యాక కుంభకర్ణుడిలా మారిపోయాడని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని పరిస్థితి ఉన్నప్పుడు జేమ్స్ బాండ్‌లా బాండు పేపర్లు ఎందుకు రాసిచ్చారని ప్రశ్నించారు. హామీల గురించి అడిగితే బూతులు తిడుతున్నారని ధ్వజమెత్తారు. తాను ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ఎలా ఎంతోమంది ముఖ్యమంత్రులను చూశానని, కానీ రేవంత్ రెడ్డి లాంటి సీఎంను చూడలేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎలాగూ మరోసారి ముఖ్యమంత్రి కాబోరని, కానీ ఉన్నన్నాళ్లైనా నాలుగు మంచి పనులు చేస్తే బాగుంటుందని హితవు పలికారు. కార్మికులు అంటే రేవంత్ రెడ్డికి లెక్కలేదని అన్నారు. రాహుల్ గాంధీ అడుగు పెడితే ఉన్న ఆటోలు అమ్ముకున్నాడు తాను కొన్ని కొన్ని నెలల క్రితం పార్టీ కార్యాలయం వద్ద కారు అందుబాటులో లేకపోవడంతో మష్రత్ అలీ అనే వ్యక్తి ఆటోను ఎక్కానని తెలిపారు. ఆ సమయంలో ఆయనతో మాట్లాడానని, ఆయన చెప్పిన విషయాల విని ఆందోళన చెందానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇదే మష్రత్ అలీ ఆటోను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎక్కారని, ఆ సమయంలో అతనికి రెండు ఆటోలు ఉండేవని చెప్పారు. రాహుల్ గాంధీ ఎక్కిన తర్వాత ఆయన తన ఆటోలను అమ్మేసుకుని కిరాయి ఆటో నడుపుకుంటున్నారని వ్యాఖ్యానించారు. కొందరి అడుగు అలా ఉంటుందని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.

# రూ.993 పెరిగిన వాణిజ్య సిలిండర్ ధర... తీవ్రంగా స్పందించిన రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

వాణిజ్య సిలిండర్ ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఈ ధరల పెంపుపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కేవలం మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధరను 81 శాతం పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాణిజ్య సిలిండర్ ధరను ఒక్కరోజులోనే రూ.993 పెంచారని, ఇది కచ్చితంగా ఎన్నికల బిల్లు అని ఎద్దేవా చేశారు. ఎన్నికల తర్వాత ధరలు పెరుగుతాయని తాను ముందే హెచ్చరించానని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అందుకు నిదర్శనమే నేడు వాణిజ్య సిలిండర్ ధర పెంపు అని తెలిపారు. రూ.993 పెరగడమంటే, ఇది ఒకరోజులో నమోదైన అతిపెద్ద పెరుగుదల అని ఆయన అన్నారు. ఫిబ్రవరి నెల నుంచి ఇప్పటి వరకు ధర రూ.1,380 పెరిగిందని ఆరోపించారు. అంటే గత మూడు నెలల కాలంలో 81 శాతం పెరుగుదల నమోదైనట్లు చెప్పారు.వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడం వల్ల ఈ ప్రభావం చిన్న చిన్న వ్యాపారులపై తీవ్రంగా ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. టీ దుకాణాలు, చాయ్–టిఫిన్ డబ్బాలు, హోటళ్లు, బేకరీలు, మిఠాయి దుకాణాలు తదితర వాటిపై ప్రభావం పడుతుందని అన్నారు. తద్వారా ఇది సామాన్యులకు కూడా భారంగా మారుతుందని అన్నారు.నేటి ధరల పెంపుతో 19 కేజీల వాణిజ్య సిలిండర్ రూ.3 వేలకు పైగా ధర పలుకుతోంది.

# బెంగాల్ లో రేపు 15 చోట్ల రీపోలింగ్... ఆ రెండు నియోజకవర్గాల్లో హైటెన్షన్!

పశ్చిమ బెంగాల్‌లోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో ఎన్నికల అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) కీలక నిర్ణయం తీసుకుంది. మగ్రాహట్ (పశ్చిమ్), డైమండ్ హార్బర్ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని శుక్రవారం ఆదేశించింది. పోలింగ్ రోజున ఈ కేంద్రాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని రిటర్నింగ్ అధికారులు, జనరల్ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదికల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈసీఐ ఒక ప్రకటనలో తెలిపింది.ఏప్రిల్ 29న రెండో దశలో పోలింగ్ జరిగిన ఈ నియోజకవర్గాల్లో శుక్రవారమే రీపోలింగ్ జరగనుంది. రీపోలింగ్ జరగనున్న 15 బూత్‌లలో 11 మగ్రాహట్ (పశ్చిమ్) నియోజకవర్గంలో ఉండగా, మిగిలిన 4 డైమండ్ హార్బర్ పరిధిలో ఉన్నాయి.ఇదిలా ఉండగా, ఇదే జిల్లాలోని ఫల్టా అసెంబ్లీ నియోజకవర్గంలో కూడా దాదాపు 30 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ జరిగే అవకాశం ఉందని ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ వర్గాలు సూచిస్తున్నాయి. ఫల్టాలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పేరు, గుర్తు పక్కన ఉన్న ఈవీఎం బటన్ పనిచేయడం లేదని వచ్చిన ఫిర్యాదులపై ఈసీఐ సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈసీ నియమించిన ప్రత్యేక పరిశీలకుడు సుబ్రత్ గుప్తా స్వయంగా గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి, విచారణ జరిపారు. సుదీర్ఘ విచారణ అనంతరం, ఆయన ఫల్టాలోని 30 బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. గతంలో ఫల్టా నియోజకవర్గం మొత్తం రీపోలింగ్ జరపాలని బీజేపీ డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 29న పోలింగ్ జరగడానికి ముందు నుంచే ఇక్కడ తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మద్దతుదారుల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. పోలింగ్ రోజున కూడా అక్కడక్కడా హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి.



# గాయపడిన పులి గర్జించిన వేళ...

మన దునియా,హైదరాబాద్:మే 01

ఒక ఉద్యమ నాయకుడి కూతురుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టింది.. తెలంగాణ ఉద్యమ సమయంలో బతుకమ్మను భుజాలకు ఎత్తుకుంది.. మహిళా లోకాన్ని ఉద్యమం వైపు నడిపించి పార్టీలో తనదైన ముద్ర వేసింది.. కానీ.. రాజకీయ కుట్రలకు బలై, జైలు పాలై ఆ తర్వాత కోర్టు ద్వారా నిర్దోషిగా నిరూపించబడి బయటికి రావడం.. ఉన్న పార్టీలోనే ఆదరణ లేక అక్కడి నుంచి అవమానంతో నిష్క్రమించి, చివరకు కుటుంబంతో కూడా బంధం విడిపోయిన గాయపడ్డ పులిలా మారింది.. వేరే కుంపటి పెట్టి.. ఇటీవల కాలంలో బీఆర్ఎస్ కు ఊహించని ట్విస్టులు ఇచ్చింది. ఇప్పుడు తాజాగా కల్వకుంట్ల కవిత సొంతంగా పార్టీ పెట్టడం.. దానికి బీఆర్ఎస్ వదులుకున్న టిఆర్ఎస్ గా నామకరణం చేయడం.. వివాదాలు ఎదురు కాకుండా తెలంగాణ రాష్ట్ర సేనగా నామకరణం చేయడం

ఎలక్షన్ కమిషన్ కూడా ఆమోద ముద్ర వేయడం

బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ కు మింగుడు పడని వ్యవహారంగా మారింది. ఇది పార్టీలో పెను ప్రకంపనలు సృష్టించబోతుందా..? కవిత టిఆర్ఎస్ కొత్త చరిత్ర లిఖించబోతుందా.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో బడా నాయకులు కొందరు కవిత పెట్టిన టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు వ్యూహాలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్వతహాగా ఎదుగుదామని భావిస్తూ టిఆర్ఎస్ నామాన్ని వీడకుండా కవితక్క పార్టీలో కంటిన్యూ చేయడానికి చప్ప కింద నీరులా కొందరు నేతలు పాలు కదుపుతున్నారు. ఒక్కసారి వివరాల్లోకి వెళితే..

నిన్నటి నీడలు..

తెలంగాణ ఉద్యమంలో, బీఆర్ఎస్ పార్టీలో కల్వకుంట్ల కవిత పాత్ర తీసిపారవేయలేనిది. ఉద్యమ నాయకుడు, తర్వాత కాలంలో రెండు విడతల ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని వెళ్ళిన కేసీఆర్ కూతురుగా రంగ ప్రవేశం చేసినప్పటికీ పార్టీ కోసం తన సోదరుడితో సమానంగా పోరాడిన ఘన చరిత్ర కవితకు ఉంది. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ సమయంలో కల్వకుంట్ల కవిత మహిళలందరిని ఒక గొడుగు కిందికి తెచ్చేందుకు ఎన్నుకున్న బతుకమ్మ సందడి, ఈ క్రమంలో వెలుగులోకి వచ్చిన బతుకమ్మ పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో ఊపు తెచ్చాయి. తన ఉద్యోగాన్ని వదులుకొని కుటుంబానికి కూడా సమయం ఇవ్వకుండా పూర్తి సమయాన్ని ఉద్యమం కోసం కేటాయించారు కవిత. తెలంగాణ జాగృతి పేరుతో ఆమె చేసిన పోరాటం తెలంగాణ ఉద్యమంలో గుర్తిండి పోయే ఘట్టం. ఇక తర్వాత కాలంలో నిజామాబాద్ ఎంపీగా, ఎమ్మెల్సీగా ఆమె పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారు. కానీ రాజకీయ కుట్రలు ఆమెను రాజకీయంగా దెబ్బతీశాయి. ఇక్కడ కెసిఆర్ ను , ఢిల్లీలో కేజ్రీవాల్ ను టార్గెట్ చేసిన బిజెపి కవితను జైల్లో పెట్టడంతో కథ మరో మలుపు తిరిగింది. ఈ మొత్తం రాజకీయ ప్రకంపనల్లో సుడిగాలిలా చిక్కి చివరకు గాయపడ్డ పులిలా బయటకు దూకింది. ఇక్కడే అసలు కథ ఆరంభమైంది..

దెబ్బతిన్న పులిలా..

ఎన్నో నెలలు జైలు జీవితాన్ని అనుభవించిన కల్వకుంట్ల కవిత బయటకు వచ్చిన తర్వాత దెబ్బతిన్న పులిలా మారింది. అయితే దురదృష్టవశాత్తు సొంత పార్టీలో, సొంత కుటుంబంలో కూడా ఆయనకు ఆదరణ కరువైంది. పార్టీ వ్యవహారాలకు ఆమెను దూరంగా పెట్టడం, ఆస్తులపరమైన వివాదాలు తదితర అంశాలతో ఆదరణ కోల్పోయి విసిగి వేజారిన కల్వకుంట్ల కవిత బహిరంగంగానే తన అసంతృప్తిని వెళ్లగక్కుతూ కెసిఆర్ కు లేఖ రాశారు. ఈ క్రమంలో ఆమె పార్టీ నుంచి బహిష్కరించబడ్డారు. దీనితో దెబ్బతిన్న ఈ సింహం తనదైన ముద్రవేయాలని సంకల్పించుకుంది. ప్రజల్లో తనకు ఉన్న ఆదరణ ఏమిటో తెలుసుకోవాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగానే సొంత పార్టీ పెడతానని గత కొంతకాలంగా చెబుతూ వచ్చిన కవితకు కోర్టు నుంచి కూడా క్లీన్ చీట్ రావడంతో ఆమె మార్గం మరింత సుగమమైంది. ఇక ఎవరు చెప్పినా వినేది లేదు అంటూ పార్టీని పెట్టారు. అంతేకాకుండా తగ్గేదేలే అంటూ బీఆర్ఎస్ జారవిడుచుకున్న టిఆర్ఎస్ నే తన పార్టీకి నామకరణం చేశారు. న్యాయపరమైన వివాదాలు రాకుండా తెలంగాణ రాష్ట్ర సమితి అని పెట్టుకోకుండా తెలంగాణ రాష్ట్ర సేనగా నామకరణం చేసి తన తెలివితేటలను చాటుకున్నారు. దీనితో అభ్యంతరం కూడా వ్యక్తం చేయలేని పరిస్థితికి బీఆర్ఎస్ చేరిపోయింది. భారీగా హాజరైన జన సందోహం మధ్య మొత్తానికి మరో టిఆర్ఎస్ ఆవిష్కరించడం విశేషం.

ప్రకంపనలు తెస్తుందా..?

కల్వకుంట్ల కవిత సొంతంగా రాజకీయ పార్టీ పెట్టడం, దానికి టిఆర్ఎస్ అనే నామకరణం చేయడం ప్రస్తుతం రాజకీయ ప్రభుత్వం పనులు సృష్టిస్తుంది. దీనికి చాలా కారణాలు ఉన్నాయి. తెలంగాణ ఉద్యమంపై ఎంతో ప్రభావం చూపిన టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం చాలామంది నాయకులకు ఇష్టం లేదు. ఇప్పటికే చాలామంది ఈ విషయంపై అసంతృప్తితో ఉన్నారు. మరో విచిత్రం ఏమిటంటే ఈ నామకరణం జరిగాకే 10 ఏళ్ల పాటు తిరుగులేకుండా వెళ్లిన బీఆర్ఎస్ తన అధికారాన్ని కోల్పోయింది. తెలంగాణలో ఉన్న ఉనికిని కాపాడుకోకుండా దేశవ్యాప్తంగా రాజకీయాలు చేయాలనుకోవడమే కొంపముంచిందని నాయకులు,కార్యకర్తలు ఇప్పటికీ వాపోతున్నారు. ఇక మరోవైపు ఇదే పేరును పట్టుకొని కవిత పార్టీని పెట్టడంతో చాలామంది అటువైపు ఆకర్షితులవుతున్నారు. ఎందుకంటే పాత పేరును కవిత ఎన్నుకోవడం ఒక కారణమైతే, కవిత సాక్షాత్తు కెసిఆర్ కూతురు కావడం మరో కారణం. తండ్రిలాగే మాట్లాడే సత్తా, జనాలను ఆకట్టుకునే ఆకర్షణ పుష్కలంగా ఉన్న కల్వకుంట్ల కవిత రాజకీయంగా నిస్సందేహంగా రాణిస్తుందని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు. కేటీఆర్ కన్నా కవిత 10 రెట్లు తండ్రి ఆలోచనలను పుణికిపుచ్చుకున్న నాయకురాలని అంటున్నారు. మరోవైపు కుటుంబం నుంచి దూరం కావడం, ఒక మహిళను కుటుంబానికి, పార్టీకి దూరం చేయడం, తనపై వచ్చిన ఆరోపణలు కూడా తప్పని కోర్టు ద్వారా తేలడం వంటివి కల్వకుంట్ల కవిత మీద విపరీతమైన సానుభూతిని పెంచాయి. ఇది రాజకీయంగా ఆమె మనుగడకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అభిమాన వర్గాలు అభిప్రాయపడుతున్నారు. ఇంకోవైపు కవిత ఎన్నుకున్న జెండా కూడా చాలా ఆకర్షణీయంగా ఉంది. ఒకవైపు కార్మికులు, కర్షకులకు సంబంధించిన నీలి రంగు, ఇంకోవైపు తెలుగుదేశం అభిమానులను ఆకట్టుకునే పసుపు రంగు కలిసి ఉండడం విపరీతంగా ఆకట్టుకుంటుంది. ఏ రకంగా చూసిన కల్వకుంట్ల కవిత పార్టీ తెలంగాణలో గట్టిగా నిలబడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్థానికంగా కూడా నాయకత్వ విభేదాల కారణంగా బీఆర్ఎస్ ను వీడి చాలామంది నాయకులు, కార్యకర్తలు టిఆర్ఎస్ వైపు అడుగులు వేసి అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా తెలంగాణలో కల్వకుంట్ల కవిత పార్టీ ఒక సంచలనం అనే చెప్పాలి.

షాద్ నగర్ లో టిఆర్ఎస్ పార్టీ సంస్థాగత నిర్మాణం

షాద్ నగర్ అసెంబ్లీలో టిఆర్ఎస్ పార్టీకి నూతన జవసత్వాలు నింపేందుకు బడా నాయకులు కొందరు వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇక్కడ బిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మరోవైపు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మధ్య రాజకీయ విభేదాలు పొడ చూపుతుండడంతో ప్రత్యామ్నాయ శెట్టిగా టిఆర్ఎస్ వైపు కొందరు ముఖ్య నాయకులు కన్నేసినట్టు తెలుస్తుంది. ముఖ్య నాయకులు కొందరు టిఆర్ఎస్ వైపు వెళ్లడానికి సిద్ధంగా ఉండడంతో చాప కింద నీరుల వ్యవహారం మారుతుందని అంటున్నారు. ఇదే జరిగితే మునుపటి బిఆర్ఎస్ పార్టీకి కోలుకోలు దెబ్బ తగలడం ఖాయమని అంటున్నారు. అదేవిధంగా కొందరు స్థాయి కలిగిన నాయకులకు ఇది ఒక చక్కని అవకాశం అని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో రాబోయే సంస్థకు ఎన్నికల్లో కు ముందు పార్టీ సంస్థగత నిర్మాణం కూడా చేసేందుకు కొందరు యోచిస్తున్నట్లు సమాచారం..

# రైతుల అగచాట్లు

రైతు దగ్గర సులందు ముటుంది. యూరియా, ఎరువులు, దీక్షనాలు మొదలు పంటల కొనుగోలుకు ఎల్లవేళలా అందుబాటులో ఇంచాల్సి ఉంటుంది. ఉజామాబాద్ వ్యాప్తంగా మొత్తం 146 సొసైటీలున్నాయి. అయితే వాటికి పాలకవర్గాల పదవీకాలం పూర్తికావడంతో పలువురు అధికారులకు ప్రత్యేక బాధ్యతలు కదిలి వచ్చారు.ఈ క్రమంలో పాలకవర్గాలను నియమించను ఇక్షుడు తప్పడం లేదు. ప్రస్తుతం పెద్దఎత్తున ఛాన్యంసేకపించే సవయం కాగా సొసైటీల నుంచి సహకారం అంతంతగానే అందుతు రైతులని వాపోతున్నారు. పరచ కూలీలను తీసుకొచ్చి రెండు నుంచి మూడు కాంటాలు పెట్టాలి ఉడిగా కొన్ని చోట్ల కాంటాలోనే పేరుకపోయాయి. అధికారులను అడిగితే

లోడింగ్, అన్లోడింగ్లోనూ..

మిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉనవా కొనగోణ కేంద్రాల ద్వారా వెట్రి తులసీకరణ లక్ష్యంగా4.3 లక్షల మెట్రిక్ అమ్మల ధాన్యం సేకరణ గాన తెథి కొనగోల ఏర్పాటు చేశారు. కాంటా వేయడంలో ఆలస్యం చేస్తుండగా, వంట రైస్ మిల్లలకు తరలించడం మాప్రాధేయపడాల్సిన పరిస్థితి ఎవరైనా రైతులు ముందుకు

వర్షాలు పడితే కొర్రీలు పెట్టేందుకు సిద్ధంగా ఉన్న రైస్ మిల్లర్లు

అంటూ దాటవేస్తున్నారని రైతులు వాపోతున్నారు. సొసైటీలకు పాలకవర్గాలు ఉంటే ఎన్నిడి కర్పడా సర్దుబాబు చేస్తూ వేగంగా కొనసాగించేవారని పేర్కొంటున్నారు.వేరున ధాన్యం తరలించేందుకు స్పందించడం

శాఖల మధ్య సమన్వయ బోసం ధాన్యం సేతములో ప్రధానంగా పాదసరఫరాలుతరలిస్తే అక్కడ ఆన్లైడింగ్ చేయడంతో లాటి కిరాయి. మీద పడుతుందని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గాలీలో ధాన్యం మిల్లుకు తరలించి కిరాయి మీద పడుతుందని ఆందోళన చెందుతున్నారు. మరోవైపు ధాన్యం దాని వెయిట్ లాస్ అవమందిని వాపోతున్నారు.మాట్లాడుకొని బోర్గాం( పరిధి నూర టాం కలిమర్ల గ్లోసెమిలక్కు వంహం. మూడు రోజులవుతున్నా ఇంకా ధాన్యం దించుకోలేదు. జగ లేదని చెబుతున్నాను. లార్ట్ రాయి మీద పడుతోంది.పట్టించుకోవడం పాలకవర్గం ఉల్లి గట్టిగా మాట్లాడేవాళ్లం.కె. తారాకుర్తి మోపార్ (మం)పెడుతుండే పెట్టిడు ఇంకోనీ వర్ణించుకోలేదు పొలవర్గాలు ఉంటే కాంటాలుప నడుస్తుండే. రూలీల కొరత ఉన్నా, ఏర్పాట్లు చేస్తుండే. ఇప్పుడు

ధనాధన్ కాంటాలైతుండే..

సహకార శాఖతోపాటు వ్యవసాయ, రెవెన్యూ బ్రాన్స్పోర్ట్ కీలకంగా వ్యవివారించాలి అధికారుల మధ్య ఈ సంఘాల నాయకులు వెబుతున్నారు. తూరం మొదలు ఇతరాత్రా సమస్యలను టీకారంగ అడిగితే తమ పరిధి కాదని రాటనేస్తున్నానికి రైత విమర్శిస్తున్నారు. పాలకవర్గాలు ఉంటే రైతులు నేనుగా తన సుతో పాటు సభ్యుల దృష్టికి రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పంపించి వాన్నల కొనుగోలుపై దృష్టి కాల వేసి ఎప్పటికప్పుడూ ధాన్యం తూకం వేసి తరలించే విధంగా మాడాలని కోరుతున్నారు.







# సిపిఎం, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా మేడే దినోత్సవం.




**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి: మే 01,**

జన్నారం మండల కేంద్రంలో, సిపిఐఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మే డే ను పురస్కరించుకొని శు క్రవారం జన్నారం మండల కేంద్రంలోని ఎఫ్ సి ఐ గోదాం లో, బస్టాండ్ వద్ద , తెలంగాణ చారస్తావద్ద కనికరపు రాజన్న, పోతు శంకర్ గార్ల స్తూపం వద్ద సిపిఎం, సీఐటీయూ మే డే జెండాలు ఎగురవేయడము జరిగింది. కామ్రేడ్ కొండగుర్ల లింగన్న సిపిఎం మండల కార్యదర్శి గారు మాట్లాడుతూ, చికాగో అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని, ప్రపంచవ్యాప్తంగా మేడే రోజున పోరాటాలు నిరసన ప్రదర్శనలు చేయడం జరుగుతుందని ధనిక వ్యాపారుల దోపిడీని ఎండగడుతూ సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో మే 1న నిరసన ప్రదర్శనలు చేస్తూ, ఈ పెట్టుబడిదారీ సమాజంలో ప్రజల సమస్యలు పరిష్కారం కావని, సోషలిస్టు వ్యవస్థలోనే సమ సమాజం వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సీఐటీయూ నాయకులు కూకటికారు బుచ్చయ్య, సిపిఎం నాయకులు ఎస్కే అబ్దుల్లా, పోతు విజయ (ఐద్వ మండల నాయకులు,)తొడసం గంగు పటేల్, పిల్లి అంజన్న, అంబటి లక్ష్మణ్, సువర్ణ,సీఐటీయూ మండల నాయకులు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కామ్రేడ్ మగ్గిడి జయ, వి. చంద్రన్న, కె. గంగరామ్, కె గంగన్న పర్ల కనకయ్య, గుడ్ల రాజన్న, ఎఫ్ సి ఐ అమాలి సంఘం నాయకులు ఆత్రం నగేష్ ,సోయం రమేష్ తదితర హమాలీలు, పాల్గొన్నారు

# సిపిఎం,సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం.




**మన దునియా ప్రతినిధి దండేపల్లి: మే 01,**

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల కేంద్రంలో సిపిఐ(ఎం), సిఐటియు ఆధ్వర్యంలో మేడే దినోత్సవం ఘనంగా నిర్వహించనైనది. దండేపల్లి, తాళ్ల పేట గ్రామాలలో మేడే సందర్భంగా సిపిఐఎం సీఐటీయూ జెండాలు ఎగురవేయనైనది. కామ్రేడ్ కనికరపు అశోక్ సిపిఐ ఎం మండల కార్యదర్శి దండేపల్లి గారు మాట్లాడుతూ 8 గంటల పని దినం కొరకు, కార్మికులు పోరాడి సాధించుకున్నారని, కానీ నేడు బిజెపి ప్రభుత్వంలో అది మళ్ళీ ప్రశ్నార్థకమైందని చెప్పారు. ఈ పెట్టుబడి దారి వ్యవస్థ , శ్రమను చులకనగా చూస్తూ, మానవ శ్రమను లాభాల కింద కొలుస్తున్నంత కాలం, మేడే ఒక ముగిసిన రోజు కాదు. మళ్లీ మళ్లీ మొదలయ్యే రోజు. విభజనలతో బలహీన పర్చాలని చూసేఈ కాలానికి ,ఐక్యతే సమాధానం. హక్కులు అడిగితే రావు, పోరాడితే వస్తాయని, అందరము ఐక్యతతో పోరాడుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు గంధం రాజలింగు, మునేసుల రాజమణి, ఎర్రోజుల శ్రీనివాసు, మరియు సిఐటియు మండల నాయకులు ఓరగంటి రాజలింగు, సత్తన్న , లచ్చన్న, శ్రీనివాసు , అన సూర్య, సుజాత,తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**పదవతరగతి మెరిట్ విద్యార్థినులను సన్మానించిన వార్డు మెంబర్ మేకల అక్షయ్ కుమార్.**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి ;మే 01,**

భవిష్యత్ రోజులన్నీ మహిళలవే అని, మహిళలు తమ ప్రతిభాపాఠవాలతో అన్నిరంగాల్లో రాణించి సమాజాభివృద్ధికి కృషిచేయాలని చింతగూడ గ్రామ 2వ వార్డు సభ్యులు మేకల అక్షయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈమేరకు శు క్రవారం రోజున చింతగూడ గ్రామం మాల సంఘం ఆధ్వర్యంలో ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 555 మార్కులు సాధించిన బత్తుల వైష్ణవిని, 525 మార్కులు సాధించిన కుంబాల ప్రవళికను మాల సంఘం అధ్యక్షులు కండ్లె సుమన్, క్యాషియర్ మేకల రవి, మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కండ్లె శ్రావణ్ లతో కలిసి వార్డు మెంబర్ మేకల అక్షయ్ కుమార్ శాలువా కప్పి, పెన్నులు బహుకరించి అభినందించారు. భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని విద్యార్థినులను ఆశీర్వదించారు. ఈ సన్మాన కార్యక్రమంలో మాల కులస్థులు కుంద నవీన్, బత్తుల భూమేష్, పత్తి రాజలింగు, మేకల పోషన్న, గంధం పోశన్న, కండ్లె జయమ్మ, బత్తుల మాణిక్యం, వేముల శ్రావ్య, బత్తుల హారిక, చిప్పరి సతీష్, విద్యార్థినుల తల్లిదండ్రులు కుంబాల దుబ్బయ్య,కవిత, బత్తుల అమల తదితరులు పాల్గొన్నారు.




## MBBS పూర్తి చేసిన డా. శృతి

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**





కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన తోట రామకృష్ణ, రజిత దంపతుల కుమార్తె శృతి ప్రతిమ కరీంనగర్‌లోని మెడికల్ సైన్స్ కాలేజ్‌లో ఎమ్ బి బి ఎస్,విద్యను విజయవంతంగా పూర్తిచేసింది. ఈ సందర్భంగా గ్రామస్థులు డా. శృతి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆమె ఈ స్థాయికి చేరుకోవడంలో తల్లిదండ్రులు రామకృష్ణ, రజిత కృషి విశేషమని కొనియాడారు. డా. శృతి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, స్వగ్రామమైన భీంపల్లికి మెరుగైన వైద్య సేవలు అందించాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## పెళ్లి శుభలేఖలు పంచుతుండగా ప్రమాదం

**వరుని తల్లికి కాలు విరిగి తీవ్ర గాయాలు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**




కుమారుడి వివాహ ఏర్పాట్లలో నిమగ్నమైన కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. శుభలేఖలు పంచేందుకు వెళ్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో వరుని తల్లి తీవ్రంగా గాయపడింది. హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన బొల్లబోయిన సదయ్య, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడి వివాహం ఈ నెల 10వ తేదీన జరగనుంది. ఈ క్రమంలో శుభలేఖలు పంచేందుకు కందుగుల నుంచి పరకాల వైపు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. శనిగరం గ్రామ పరిధిలో బైక్ అదుపుతప్పి కిందపడటంతో భాగ్యలక్ష్మికి కాలు విరిగి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న నడికూడ 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ సంజీవ్, పైలట్ రాము వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని ప్రథమ చికిత్స అందించి హుటాహుటిన హుజురాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన నెలకొంది.

## బెల్ట్ షాపులపై బీజేపీ నేతల ఆగ్రహం

**అధిక ధరలకు మద్యం విక్రయాలు.. ఎక్సైజ్ అధికారులపై ఆరోపణలు**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



మల్కాజ్గిరి ఎంపీ, మాజీ మంత్రి ఈటల రాజేందర్ నివాసంలో బీజేపీ నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ తీవ్ర స్థాయిలో స్పందించారు. మండలంలో బెల్ట్ షాపుల నిర్వాహకులు విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ అక్రమ దందాకు ఎక్సైజ్ శాఖ అధికారులే పరోక్షంగా ప్రోత్సాహం అందిస్తున్నారని విమర్శించారు. కమలాపూర్ మండల కేంద్రంలో బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు కొన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించలేదని అధికారుల దాడులు జరగడం దురదృష్టకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## 44°C తెలంగాణలో భానుడి భగభగ

**మన దునియా,హైదరాబాద్,మే 01**

తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాంతాలు నిప్పుల కొలిమిని తలపిస్తున్నాయి. ఇవాళ ఉదయం నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండగా, మధ్యాహ్నానికి ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయికి చేరాయి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో 40డిగ్రీల నుంచి 45డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ప్రత్యేకంగా హైదరాబాద్ నగరంలో ఉష్ణోగ్రత సుమారు 42డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో జనాలు బయట తిరగానికి ఇబ్బందులు పడ్డారు. రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలు అయిన ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో 44డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండ తీవ్రత కారణంగా రైతులు, కూలీలు తమ పనులు ఉదయం లేదా సాయంత్రం సమయంలోనే చేసుకుంటున్నారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధంగా ఎండలు కొనసాగవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలని, ఎండదెబ్బకు గురికాకుండా మంచినీరు ఎక్కువగా తాగాలని అధికారులు సూచిస్తున్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# ప్రజల రక్తం పీలుస్తున్న మద్యం దందా

**బీజేపీ మండల నాయకుడు భూపతి ప్రవీణ్**

**చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**


**మన దునియా ప్రతినిధి , కమలాపూర్**



కమలాపూర్ మండలంలో మద్యం దుకాణాలు, బెల్ట్ షాపుల అక్రమ దందా రోజురోజుకు పెరుగుతూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. లిక్కర్ మాఫియా మండలాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని సిండికేట్‌గా మారి, మద్యం విక్రయాలను నియంత్రిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఎంఆర్పీ ధరలకు మించి మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ, అరికట్టాల్సిన ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది అధికారులు మద్యం వ్యాపారులతో కుమ్మక్కై, తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి.బెల్ట్ షాపులు గ్రామాల వరకూ విస్తరించి, యువతను మద్యం బారిన పడేస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చట్టవిరుద్ధంగా నడుస్తున్న ఈ దుకాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మద్యం విక్రయాలను అరికట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భూపతి ప్రవీణ్, అధికారులను హెచ్చరించారు, గ్రామీణ ప్రజలు తీవ్ర స్థాయిలో డిమాండ్ చేస్తున్నారు.అన్నారు

# ప్రాణం పోయినా ప్రేమ నిలిచింది
# మరణంలోనూ బిడ్డను వదలని తల్లి

**మన దునియా మధ్యప్రదేశ్,జబల్పూర్:మే 01**



మానవత్వాన్ని కదిలించే, హృదయాలను ఛేదించే విషాద ఘటన మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో చోటుచేసుకుంది. నదిలో జరిగిన పడవ ప్రమాదం ఒక్కసారిగా ప్రాణాంతకంగా మారి, అనేక కుటుంబాలను విషాదంలో ముంచేసింది. అయితే ఈ ఘటనలో ఒక తల్లి చూపించిన అపారమైన ప్రేమ ప్రతి ఒక్కరినీ కన్నీటి పర్యంతం చేసింది.పడవ మునిగిపోతున్న ఆ భయంకర క్షణాల్లో, తన నాలుగేళ్ల చిన్నారిని కాపాడేందుకు ఆ తల్లి ప్రాణాల పణంగా పోరాడింది. నీరు ఊపిరి తీసుకుపోతున్నాడ ప్రాణం జారిపోతున్నాడ తన బిడ్డను మాత్రం ఒక్క క్షణం కూడా వదల్లేదు. చివరకు విధి ముందు ఓడిపోయిన ఆమె, తన బిడ్డతో కలిసి శాశ్వత నిద్రలోకి జారుకుంది.సహాయక బృందాలు ఘటనాస్థలికి చేరుకుని శోధన చేపట్టగా, హృదయ విదారక దృశ్యం బయటపడింది. ఆ తల్లి మృతదేహండ తన చిన్నారిని గట్టిగా కౌగిలించుకుని ఉన్న స్థితిలో కనిపించింది. ఆ కౌగిలి ప్రేమకు ప్రతీకగా మారి, అక్కడున్న ప్రతి ఒక్కరి కళ్లలో నీళ్లు తెప్పించింది. మానవత్వం అంటే ఏమిటో ఆ తల్లి చివరి క్షణాల్లో చూపించింది. ఈ ఘటన మనసును కలచివేస్తూ, తల్లితన మహత్యాన్ని మరోసారి గుర్తు చేసింది. ప్రాణం పోయినా ప్రేమ చావదనిడ తల్లి ప్రేమకు అంతం ఉండదని ఈ విషాదం మళ్లీ నిరూపించింది.

# అవినీతి ఆర్టీసీ అధికారికి చెప్పు దెబ్బలు!

**వ ు న దునియా,హైదరాబాద్:మే 01**



తెలంగాణ ఆర్టీసీ సంస్థ లో విధి నిర్వహణలో నీతిగా ఉండాల్సిన ఓ ఆర్టీసీ అధికారి అవి నీతికి పాల్పడటంతో ప్రయాణికులు ఆగ్రహం తో ఊగిపోయారు. టికెట్ లేని ప్రయాణి కుడిని సాకుగా చూపి, కండక్టర్‌ను భయపెట్టి డబ్బులు వసూలు చేయాలని చూసిన సదరు అధికారిని నడిరోడ్డుపై నిలదీసి చెప్పులతో కొట్టిన ఘటన సంచలనం సృష్టించింది.

**అసలేం జరిగింది? అంటే!**

నారాయణఖేడ్ డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ నుండి రాయికోడ్ మీదుగా వెళ్తుండగా, రాయికోడ్ బస్టాండ్ వద్ద చెకింగ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమం లో ఒక ప్రయాణికుడు టికెట్ తీసుకోలేదని అధికారి ప్రకాష్ గుర్తించారు. నిబంధనల ప్రకారం...ప్రయాణికుడికి జరిమా నా విధించి, కండక్టర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. కానీ, మాత్రం దీనిని క్యాష్ చేసుకోవాలని చూశారు. దీంతో ఆర్టీసీ అధికారి చెప్పు దెబ్బలు తిన్నారు.

# కామన్‌పల్లి హైస్కూల్ ఘనత:పదో తరగతి ఫలితాల్లో 100% ఉత్తీర్ణతతో రికార్డు!

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి;మే 01,**






పదో తరగతి ఫలితాల్లో జన్నారం మండలం,కామన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విజయకేతనం ఎగురవేసింది.విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా,మండల స్థాయిలో 4వ స్థానాన్ని కైవసం చేసుకోవడం విశేషం.ఈ అపురూప విజయాన్ని పురస్కరించుకొని నేడు పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఘనంగా సన్మాన వేడుకలు పాఠశాల సాధించిన ఈ ఘన విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ,గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,పాఠశాల చైర్మన్ మదిరే లక్ష్మీ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులకు పూలమాలలు వేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.విద్యార్థుల కష్టానికి,ఉపాధ్యాయుల కృషి తోడవ్వడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని వారు కొనియాడారు. ముఖ్య అతిథుల ప్రసంగం ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్ మాట్లాడుతూ..“మా కామన్‌పల్లి పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలో 4వ స్థానంలో నిలవడం గ్రామానికే గర్వకారణం.ఉపాధ్యాయుల అంకితభావం,విద్యార్థుల కృషి వల్లే ఈ ఘనత సాధ్యమైంది.ప్రభుత్వ పాఠశాలలో చదివి ఇంతటి గొప్ప ఫలితాలు సాధించినందుకు విద్యార్థులందరినీ అభినందిస్తున్నాం.“ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఈ ఫలితాలే నిదర్శనం“ అని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ ..“ప్రణాళికాబద్ధమైన బోధన,తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ ఏడాది 100 శాతం ఫలితాలు సాధించగలిగాం.భవిష్యత్తులో ఈ పాఠశాలను మండలంలోనే నంబర్ వన్ స్థానంలో నిలబెడతాం అన్నారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్ మాట్లాడుతూ..“కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు..పట్టుదల ఉంటే విద్యార్థులు విజేతలవుతారు!“ అని నిరూపించిన కామన్‌పల్లి విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు మండలంలోని ఎన్నో పాఠశాలల మధ్య పోటీని తట్టుకొని,4వ స్థానంలో నిలవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఈ విజయం అంకితమని గ్రామ ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పేరం శ్రీనివాస్,ఉపసర్పంచ్ తేజావత్ భరత్ నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు జాడి రాజన్న,బాణావత్ ప్రకాష్ నాయక్,పాఠశాల చైర్మన్ మదిరే లక్ష్మీ,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మరో పోరాటానికి సిద్ధం కావాలి

**141వ మే డే పోరాట స్ఫూర్తితోని కుదించిన 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలి ఏఐటీయూసీ**

**ములుగు జిల్లా మే 01 మన దునియా**



ములుగు జిల్లా కేంద్రం లో పెద్దకాసు వినోద్ అధ్యక్షతన జిల్లా జనరల్ హస్పటల్ లో మరియు వ్యవసాయ మార్కెట్ యార్డులో మరియు జిల్లా వ్యాప్తంగా 141 మే డే దినోత్సవ సందర్భంగా జెండాలు ఆవిష్కరించుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖా మాత్యులు శ్రీమతి సితక్క గారు, మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ గారు మాట్లాడుతూ 8,గంటల పనిదినాల కోసం జరిగిన పోరాటంలో వేలాదిమంది అమరులై నేటికీ 141 వ సంవత్సరాలు అవుతుంది అన్నారు, మళ్లీ ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12:00గంటలు పని చేసే విధంగా చట్టాలను మారుస్తూ కార్మికులను మరో పోరాటానికి పురి కొల్పుతుంది అన్నారు సామాన్య కార్మికులకు అవసరమైన 44 కార్మిక చట్టాలు పోరాటాల ద్వారా సాధించుకున్నవే అన్నారు అలాంటి చట్టాలను అంబానీ ఆదానీలకు ఉపయోగపడే విధంగా నాలుగు కోడ్స్ గా కుదించి కార్మికులను వెట్టి చాకిరి వైపు మళ్ళించే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నవి అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కనీస వేతనాలు ఊసు లేకుండా సుప్రీంకోర్టు గైలెన్స్ ని కూడా పట్టించుకోకుండా కొత్త ఉద్యోగాల ఊసే లేకుండా స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని బయటకు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ,,15 లక్షలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తామని 12 సంవత్సరాలు దాటిన వేయకపోవడానికి కారణమేమిటి అన్నారు అధికారం కోసం అనేక అడ్డదారులు తొక్కి భారతదేశంలోని కార్మికులందరినీ కార్పొరేట్ యాజమాన్యాలకు కారు చౌకగా అప్పజెప్పడానికి కార్మిక చట్టాలను కుదించడం జరిగింది అన్నారు కనుక కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై సబండ వర్గాల కార్మికులు ఐకమత్యంతో సమరశీల ఉద్యమాలకు సిద్ధం కావాలని అందుకు ఏఐటియుసి అందరికీ అండగా ఉంటుంది అన్నారు ములుగు మల్లంపల్లి అబ్బాపూర్ శ్రీరాములపల్లి కాశిందేవిపేట కన్నాయిగూడెము రాయినిగూడెం లాలాయిగూడెం కొత్తూరు పొట్లాపూర్ చింతలపెల్లి పత్తిపెల్లి జంగాలపల్లి ఇంచర్ల గ్రామాలలో ఏఐటీయూసీ సిపిఐ ఆధ్వర్యంలో మెడే జెండాలను ఆవిష్కరించడం జరిగినది కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐటియుసి జిల్లా ప్రదాన కార్యదర్శి జంపాల రవీందర్ జిల్లా వైద్యశాల అధికారి జిల్లా జనరల్ హస్పటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్మోహన్ డాక్టర్ బిక్షపతిరావు మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ గ్రందాలయ చైర్మన్ రవిచంథర్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అంజధ్ పాష ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య ఏఐటీయూసీ ములుగు మండల అధ్యక్షులు కార్యదర్శి పెద్ద కాసు వినోదు గుంజ శ్రీనివాస్ కొత్త పెల్లి శ్రీనివాస్ ముత్యాల రాజు ఇంజం కొమురయ్య కొక్కుల రాజేందర్ లావుడియా రాములు మొలుగూరి రాంబాబు నరేష్ రొంటాల రమేష్ బోడ రమేష్ సంధ్య భాస్కర్ బోడ రమేష్ నటరాజ్ పరంసింగ్ రమేష్ మంకిడి క్రిష్ణ వట్టం సమ్మయ్య బుడిమె సదయ్య జక్కుల అయిలయ్య మాతంగి శ్యాంశు ందర్ బిక్షపతి రఘు అనిరల్ జిల్లవైద్యశాల డాక్టర్స్ స్టాఫ్ నర్సెస్ సిబ్బంది శానిటేషన్ పేషేంట్ కేర్ సెక్యూరిటీ అవుట్ సోర్సింగ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# చంద్రుపట్ల లో మేస్త్రీల యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు

**మన దునియా, వాజేడు ,మే 1**

ములుగు జిల్లా వాజేడు మండలం చందుపట్ల గ్రామంలో మే డే కార్మిక దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి చంద్రుపట్ల గ్రామం తో పాటు పక్క గ్రామాల మేస్త్రీలు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మేస్త్రీల యూనియన్ అధ్యక్షులు ఇండ్ల సమ్మయ్య జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో గోగు తిరుపతి తో పాటు సుమారు 30 మంది మేస్త్రీలు కార్మికులు పాల్గొన్నారు ఎర్ర కండువులు ధరించి కార్మికులు కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు జండా ఆవిష్కరణ అనంతరం అధ్యక్షులు ఇండ్ల సమ్మయ్య మాట్లాడుతూ 1886లో చికాగోలో ఎనిమిది గంటల పని దినం కోసం అమరులైన కార్మికుల త్యాగాలనుస్మరించుకుంటూ మేస్త్రీలకు కనీసం వేతనం అమలు చేయాలని వి ఎస్ ఐ పీప్ సౌకర్యం ప్రమాద భీమ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మహిళా కార్మికులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# కార్మికుల హక్కులను హరిస్తున్న బిజెపి పనిగంటలు పెంపు కార్పొరేటర్ల కోసమే





**మన దునియా, వాజేడు, మే 1**

ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను వాజేడు మండలంలోని కార్మికులు కర్షకులు జండా ఆవిష్కరణను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో 40 కేంద్రాల్లో జండాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ధర్మవరం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల వాజేడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు ఆశా అంగన్వాడి కార్మికుల జండా ఆవిష్కరణలు సిఐటియు జిల్లా అధ్యక్షులు కొప్పుల రఘుపతిరావు పాల్గొన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న 29 కార్మికుల చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో యజమాన్యం కు ప్రభుత్వాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులను తీసుకొని వచ్చారని ఈ లేబర్ కోడ్స్ కార్మికుల హక్కులను హరిస్తుందని సంఘాలు పెట్టుకునే హక్కు సంఘటితమయ్యే హక్కు లేకుండా చేస్తున్నారని వారు అన్నారు 140 సంవత్సరాల క్రితం కార్మిక నాయకులు అమెరికా నడివుడ్డున పనిగంటలు తగ్గించాలని 8 గంటల పని నీ కోసం పోరాటం చేస్తే అనేకమంది కార్మికులను తుపాకులతో కాల్చి చంపారని వారి స్ఫూర్తితో ఆనాటి నుండి ఈనాటి వరకు మేడేను కార్మికులు ఘనంగా జరుపుకుంటున్నారని కానీ ఈ నాటి ప్రభుత్వం అదే పనిని గంటలు కార్పొరేట్ కోసం పెంచి మళ్లీ 12 గంటలు పనిచేయాలని చట్టాలు మారుస్తున్నారని వారి బలిదానాలకు విలువ లేకుండా చేస్తున్నారని వారు మాట్లాడుతూ అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు బచ్చల కృష్ణ బాబు జేజ్జరి దామోదర్ కురుసం ప్రవీణ్ కురుసం నాగలక్ష్మి పాయం కుమారి సిఐటియు నాయకులు దామరకుంట రాంబాబు, చెన్నం ఆదినారాయణ బొగ్గం బాబు బొల్లె సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు గుడ్ న్యూస్.. గిగ్ వర్కర్ల చట్టానికి గవర్నర్ ఆమోదం.. మే డే సందర్భంగా గెజిట్నోటిఫికేషన్

**10 నుంచి 15 రోజుల్లో గైడ్లైన్స్పై ఉత్తర్వులు**

**అగ్రిగేటర్స్, గిగ్ వర్కర్లతో ప్రత్యేక సమావేశానికి కసరత్తు**

**మన దునియా,హైదరాబాద్:మే 01**

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు సహా అసంఘటిత రంగంలోని లక్షలాది మంది గిగ్ వర్కర్ల చిరకాల స్వప్నం సాకారమైంది.చాలీచాలని వేతనాలు, పని ఒత్తిడి, సరైన సామాజిక భద్రత లేక సతమతమవుతున్న కార్మికులకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'తెలంగాణ ప్లాట్ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ -2026 బిల్లుకు'కు రాష్ట్ర గవర్నర్ గురువారం ఆమోదముద్ర వేశారు. మే డేను పురస్కరించుకొని ప్రభుత్వం నేడు(శుక్రవారం) గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడగానే, రాష్ట్రంలో గిగ్ వర్కర్ల హక్కులకు చట్టబద్ధత లభించనుంది.

గైడ్లైన్స్ రూపొందించేందుకు ప్రత్యేక సమావేశం

యాప్ ఆధారిత అగ్రిగేటర్ల వద్ద పనిచేస్తున్న కార్మికులకు పని భద్రతతో పాటు, ప్రమాద, ఆరోగ్య బీమా, ఇతర సామాజిక భద్రతా పథకాలను వర్తింపజేయడమే ఈ చట్టం ప్రధాన లక్ష్యం. కేవలం చట్టం చేయడం వరకే పరిమితం కాకుండా అది క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావడానికి అగ్రిగేటర్లు (స్విగ్గీ, జొమాటో, ఓలా, ఉబర్ వంటి సంస్థలు) గిగ్ వర్కర్ల సంఘాలతో కార్మికశాఖ అధికారులు ప్రత్యేకంగా సమావేశం




కానున్నారు.ఇందుకోసం కార్మిక శాఖ మంత్రి వివేక్వెంకటస్వామి ఆదేశాల మేరకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమావేశంలో కార్మికుల పనివేళలు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం, సంక్షేమ నిధి వంటి కీలక అంశాలపై చర్చించి తుది మార్గదర్శకాలను రూపొందిస్తారు. మరో 10 నుంచి 15 రోజుల్లో ఈ గైడ్లైన్స్పై పూర్తిస్థాయి ఉత్తర్వులు వెలువడే అవకాశముందని ఆఫీసర్లు చెప్తున్నారు.ఈ చట్టం అమలుతో గిగ్ ఎకానమీలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇప్పటివరకు కంపెనీల ఇష్టారాజ్యంగా ఉన్న నిబంధనలకు ఇకపై చెక్పడనుంది. కార్మికుల నుంచి వసూలు చేసే సేవా రుసుముల్లో కొంత భాగాన్ని వారి సంక్షేమ నిధికి మళ్లించడం ద్వారా కార్మికులకు లబ్ధిచేకూరనుంది.

# మే డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు





**మన దునియా, వాజేడు,మే 1**

మేడే సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదురుగా వారి కార్యాలయం నందు జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా భద్రాచలం మండలంలోని ఎమ్మెల్యే కార్మికుల తో వారి కార్యాలయం కార్మికుల కలిసి ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు జెండాను ఆవిష్కరించారు అనంతరం భద్రాచలం లో ఎలక్ట్రిషన్ మరియు పెయింటర్స్ కార్యాలయం వద్ద శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు జండా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అభిమానులకు కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేశారు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉచితవైద్యం శిబిరం

**14 సంవత్సరాల పిల్లలకు ఉచిత టీకాలు...**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం ముదక్ పల్లి ప్రాథమిక హెల్త్ సెంటర్లో 14 సంవత్సరాల విద్యార్థులకు ఇంజక్షన్ సుమారు 79 మందికి అందజేశారు డాక్టర్ అజ్మల్, డాక్టర్ అలేఖ్య . డాక్టర్ అజ్మల్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి విద్యార్థులకు 14 సంవత్సరాల వయసు ఉన్న విద్యార్థులందరికీ ఉచిత టీకాలు అందించడం జరిగింది. ప్రతి ఒక్కరు టీకాలు వేయించుకోవాలని డాక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ ప్రణయ్ దీపిక , ఏనం వనజ (కన్వర్ ), అనసూయ (మంచిప్ప )అండ్ ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.



## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?



కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది, అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు



వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## పెట్రోల్ ధరలు పెరిగే ఛాన్స్ ఉందన్న కేంద్రం.. పెట్రోల్‌పై లీటర్‌కు రూ.4-5, ఎల్పీజీపై రూ.40-50 పెంపు..?



**మన దునియా,న్యూఢిల్లీ:మే 01**

ఇప్పటికే ఎల్పీజీ ధరల భారీ పెంపుతో ప్రజలకు షాకిచ్చిన కేంద్రం త్వరలో మరో షాకివ్వబోతున్నట్లు సమాచారం. పెట్రో ధరల్ని కూడా కేంద్రం పెంచబోతున్నట్లు తెలుస్తోంది.పెట్రోల్, డీజిల్ సహా గృహ సిలిండర్ల ధరలు కూడా పెరుగుతాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ అంశంపై అధికారిక ప్రకటన రానప్పటికీ, విశ్వసనీయ సమాచారం ప్రకారం ధరలు పెంచడం ఖాయంగా కనిపిస్తోంది.తాజా అంచనా ప్రకారం పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.4-5, గృహ ఎల్పీజీ సిలిండర్‌పై రూ.40-50 వరకు పెరిగే అవకాశం ఉంది. 2022 తర్వాత కేంద్రం ఒకేసారి ఈ స్థాయిలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచనుండటం ఇదే మొదటిసారి. ప్రస్తుతం ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమరు ధరలు పెరుగుతున్నాయి. అనేక దేశాలు చమురు కొరతను ఎదుర్కొంటున్నాయి. దీంతో ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలపై ఒత్తిడి పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ధరలు పెంచడం అనివార్యం అని ప్రభుత్వ వర్గాలు అంటున్నాయి. అయితే, ఇటీవలే ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలు పెరిగే అవకాశం లేదని తెలిపింది.కానీ, వాణిజ్య సిలిండర్‌పై ఏకంగా రూ.993 ధర పెంచింది. ఇప్పుడు పెట్రోల్ ధరల పెంపునకు సిద్ధమవుతోంది. పశ్చిమాసియా యుద్ధం కారణంగా చమురు ఉత్పత్తి తగ్గడం, రవాణాకు ఆటంకాలు ఏర్పడటం, బ్యారెల్ చమురు ధర భారీగా పెరగడం వల్ల దేశంలో ఇంధన ధరలు పెరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. ధరలు పెంచకపోతే కంపెనీలు తీవ్ర నష్టాలు చవిచూడాల్సి వస్తుంది. అయితే, సబ్సిడీలు పెంచడం, పన్నులు తగ్గించడం వల్ల వినియోగదారులపై కొంత భారం తగ్గే ఛాన్స్ ఉంది.ఈ అంశంపై మరో 5-7 రోజుల్లో కేంద్రం నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ధరలు ఇలాగే పెరిగితే, సాధారణ ప్రజలపై, వ్యాపార సంస్థలపై భారం పడుతుంది. మరోవైపు ప్రజా రవాణా, సరుకు రవాణాపై కూడా అధిక భారం తప్పదు.

## హైదరాబాద్ లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**-మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**మన దునియా,హైదరాబాద్,మే 01**

హైదరాబాద్‌లో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈరోజు హైదరాబాద్ లోని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖలతో చర్చలు జరిపి త్వరలో స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ సొసైటీల ప్రతినిధులు తమ సమస్యలు, అభ్యర్థనలు మంత్రికి వివరించారు. వాటిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, జర్నలిస్టుల అందరూ ఒకే మాట మీదకు రావడం శుభ పరిణామం అన్నారు. అన్నీ అంశాలను పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచార శాఖ కమిషనర్ ముకుంద రెడ్డితో పాటు వివిధ హౌసింగ్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాల్లో కూడా సమస్యను పరిష్కరించండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో యేండ్ల తరబడి ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్న జర్నలిస్టులకు ఇంటి స్థలాల ప్రక్రియను ప్రభుత్వం మొదలు పెట్టడం శుభపరిణామమని, అలాగే రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లో ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు కూడా వాటి కేటాయింపుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఇవ్వాళ సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మంత్రికి వినతి పత్రాన్ని అందించగా, పొంగులేటి సానుకూలంగా స్పందిస్తూ, హైదరాబాద్ జర్నలిస్టులకు కేటాయింపు జరిగిన వెంటనే అన్నీ జిల్లాల్లో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు అందించే ప్రక్రియకు శ్రీకారం చూడతామని ఆయన హామీ ఇచ్చారు.



## గంగమ్మ కళ్యాణం రంగ రంగ వైభవంగా ప్రత్యేక పూజలు





**(మే 1):మన దునియా: మోపాల్:**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామంలో గంగమ్మ కళ్యాణోత్సవం రంగా రంగా వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తామని భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి భక్తి ప్రత్యేక పూజలు గంగమ్మకు నిర్వహించామని అన్నారు. ఇక్కడ కోరిన కోరికలు నెరవేరుతాయని గంగమ్మ ప్రతి సంవత్సరం ఘనంగా గంగపుత్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తామని గ్రామస్తులంతా కలిసి మెలిసి సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆలయ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల బాబు కృష్ణ నరేష్ నర్సింగరావు. తంబాకు సాయిలు గ్రామ సర్పంచ్, స్వామి, ఉప సర్పంచ్ రఘు పి సుదర్శన్. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.


**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (ఫ్రాఖీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (ఫ్రాఖీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



## గుండెపోటుకు గురికాకూడదనుకునే వారు వీటిని అలవాటు చేసుకోవాల్సిందే

ప్రస్తుత రోజుల్లో గుండెపోటు అనేది సర్వసాధారణమైపోయింది. ఇంతకుముందు ఈ సమస్య పెద్దవారిలో మాత్రమే కనిపించేది. కానీ, ఇప్పుడు యువత కూడా దీని బారిన పడుతున్నారు. ఎవరైనా డ్యాన్స్ చేస్తున్నప్పుడు, లేదా ఏదైనా పనిచేస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు ఎవరైనా పడిపోయారని మీరు తరచుగా వినే ఉంటారు. అలాంటి వారు కార్డియాక్ అరెస్ట్ కారణంగా మరణిస్తారు. వీటన్నింటికీ ప్రధాన కారణం ధమనులలో ఫలకం అడ్డుపడటం. దీని కారణంగా రక్తం గుండెకు చేరదు. శరీరంలో ఆక్సిజన్ కొరత ఉంటుంది. ఈ పరిస్థితిలో గుండెపోటు లేదా గుండె ఆగిపోయే ప్రమాదం పెరుగుతుంది. ఈ పరిస్థితులన్నింటినీ నివారించడానికి, మీ జీవనశైలిలో కొన్ని మార్పులు అవసరం. అందుకోసం ఈ అలవాట్లను అలవాటు చేసుకోండి. కొలెస్ట్రాల్ లేదా ఫలకం ధమనులను అడ్డుకోవడం వల్ల గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్ సంభవిస్తుంది. కొలెస్ట్రాల్ పెరగడానికి అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన ఆహారం. ఈ పరిస్థితిలో, మీరు గుండె సంబంధిత సమస్యలను నివారించాలనుకుంటే ఈ రోజు నుండి అనారోగ్యకరమైన ఆహారం లేదా ప్రాసెస్ చేసిన, ప్యాక్ చేసిన ఆహారాన్ని తినడం మానేయండి. వాటికి బదులుగా పచ్చి ఆకు కూరలు, పప్పులు, తృణధాన్యాలు, తాజా పండ్లు, గుడ్లు వంటి తాజా ఇంట్లో తయారు చేసిన ఆహారాన్ని తినండి. ధమనులలో ఫలకం పేరుకుపోకుండా నిరోధించడానికి, మీరు రోజూ వ్యాయామం చేయడం ముఖ్యం. ప్రతిరోజూ కనీసం అరగంట పాటు వ్యాయామం చేయాలి. దీని కోసం ప్రతిరోజూ సైకిల్, ఈత, పరుగు, నడక, శక్తి శిక్షణ చేయండి. ధూమపానం ఊపిరితిత్తులకు మాత్రమే హాని చేస్తుందని అనుకుంటే అది తప్పు. అది గుండెకు కూడా హాని చేస్తుంది. సిగరెట్ పొగ నుండి విడుదలయ్యే రసాయనాలు ధమనులలో పొరను ఏర్పరుస్తాయి. దీని వలన ధమనులు నిరోధించబడతాయి. ఈ రోజుల్లో, ఒత్తిడి అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగంగా మారుతోంది. ఇది ధమనులలో వాపును కలిగిస్తుంది. దీని వలన ధమనులు ఉబ్బడం అలాగే నిరోధించబడతాయి. ఒత్తిడి కారణంగా శరీరంలో 1500 రసాయనాలు విడుదలవుతాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పరిస్థితిలో, ఒత్తిడిని నియంత్రించడానికి ప్రశాంతంగా ఉండండి. కోపం తెచ్చుకోకండి. ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేయండి. మీరు మీ హృదయాన్ని ప్రేమిస్తే మద్యానికి దూరంగా ఉండండి. ఆల్కహాల్ కొలెస్ట్రాల్, రక్తపోటు రెండింటినీ పెంచుతుంది. కాబట్టి, గుండె ఆరోగ్యంగా ఉండటానికి దాని వినియోగాన్ని నివారించండి. మీ బరువును అదుపులో ఉంచుకోండి. అధిక బరువు కొలెస్ట్రాల్, అధిక రక్తం, అధిక షుగర్‌కి అతి పెద్ద కారణంగా పరిగణించబడుతుంది. కాబట్టి దానిని అదుపులో ఉంచండి. దీని కోసం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోండి.



# వేపింగ్ వివాదం ప్రభావమే లేదు... ఢిల్లీ బౌలర్లను చీల్చిచెండాడిన రియాన్ పరాగ్!

**ఢిల్లీతో మ్యాచ్‌లో 50 బంతుల్లో 90 పరుగులు చేసిన రాజస్థాన్ రాయల్స్ సారథి**

**చివర్లో మెరుపు ఇన్నింగ్స్ ఆడిన డొనోవాన్ ఫెరీరా**

**పునరాగమనంలో 3 వికెట్లతో రాణించిన మిచెల్ స్టార్క్**

**రాజస్థాన్ రాయల్స్ 20 ఓవర్లలో 225 పరుగుల భారీ స్కోరు**

గత మ్యాచ్ సమయంలో డ్రెస్సింగ్ రూంలో వేపింగ్ (ఈ-సిగరెట్) చేస్తూ దొరికిపోయిన రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ కు బీసీసీఐ భారీ జరిమానా విధించడం తెలిసిందే. అతడి చర్యపై తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. అయితే, ఆ వివాదం ప్రభావం తనపై ఏమాత్రం లేదని చాటిచెబుతూ, రియాన్ పరాగ్ ఇవాళ చెలరేగిపోయాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడి తన జట్టుకు భారీ స్కోరు అందించాడు. వివాదం తాలూకు ఒత్తిడి తనపై ఏమాత్రం లేదని నిరూపిస్తూ, 50 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 90 పరుగులు చేసి, తృటిలో సెంచరీ చేజార్చుకున్నాడు.జైపూర్‌లోని సవాయ్ మాన్ సింగ్ స్టేడియంలో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న రాజస్థాన్ రాయల్స్‌కు ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. యశస్వి జైస్వాల్ (6), వైభవ్ సూర్యవంశీ (4) త్వరగా పెవిలియన్ చేరడంతో రాజస్థాన్ 12 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ క్లిష్ట దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్ (42) తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 102 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును పటిష్ట స్థితికి చేర్చారు.ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఏమాత్రం ఒత్తిడికి గురికాకుండా ఢిల్లీ బౌలర్లపై పరాగ్ ఎదురుదాడికి దిగాడు. ముఖ్యంగా స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లతో అలరించాడు. పరాగ్ విధ్వంసానికి తోడు, రవీంద్ర జడేజా (20) కూడా రాణించాడు. అయితే, పరాగ్ సెంచరీకి చేరువవుతున్న దశలో మిచెల్ స్టార్క్ బౌలింగ్‌లో అవుటయ్యాడు.పరాగ్ అవుటయ్యాక, చివర్లో డొనోవాన్ ఫెరీరా (47; 14 బంతుల్లో, 2 ఫోర్లు, 6 సిక్సర్లు) సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు. 335.71 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేసిన అతను, కేవలం 14 బంతుల్లోనే 6 సిక్సర్లతో విరుచుకుపడి జట్టు స్కోరును 200 పరుగులు దాటించాడు. అతని మెరుపు ఇన్నింగ్స్ కారణంగా రాజస్థాన్ భారీ స్కోరు సాధించగలిగింది.ఢిల్లీ బౌలర్లందరూ ధారాళంగా పరుగులు సమర్పించుకున్నప్పటికీ, గాయం నుంచి కోలుకుని పునరాగమనం చేసిన ఆస్ట్రేలియా పేసర్ మిచెల్ స్టార్క్ (3/40) కాస్త ఫర్వాలేదనిపించాడు. కీలకమైన జైస్వాల్, పరాగ్, జడేజా వికెట్లను పడగొట్టి తన పునరాగమనాన్ని ఘనంగా చాటాడు. మరోవైపు కైల్ జేమీసన్ (1/48), నటరాజన్ (1/55) భారీగా పరుగులు ఇచ్చారు. మొత్తం మీద, రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 225 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్, ఫెరీరా మెరుపులతో ఢిల్లీ ముందు కొండంత లక్ష్యాన్ని ఉంచింది.



# ఐసీసీ ర్యాంకింగ్స్: ఇంగ్లండ్‌ను వెనక్కి నెట్టి మూడో స్థానానికి భారత్

**టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల చేసిన ఐసీసీ**

**టెస్టుల్లో టీమిండియా ముందంజ**

**ఇంగ్లండ్‌ను నాలుగో స్థానానికి నెట్టివేసిన టీమిండియా**

**వార్షిక అప్‌డేట్ కారణంగా మారిన సమీకరణాలు**

**తొలి రెండు స్థానాల్లో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా యథాతథం**

**డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో మాత్రం భారత్ కు ఆరో స్థానం**

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన పురుషుల టెస్ట్ టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సత్తా చాటింది. వార్షిక అప్‌డేట్ అనంతరం ఒక స్థానం మెరుగుపరుచుకుని మూడో ర్యాంకుకు ఎగబాకింది. ఈ క్రమంలో ఇంగ్లండ్‌ను నాలుగో స్థానానికి నెట్టివేసింది.ఐసీసీ ప్రతి ఏటా చేసే ర్యాంకింగ్స్ సమీక్షలో భాగంగా మే 2025 తర్వాత ఆడిన మ్యాచ్‌లకు పూర్తి పాయింట్లు, అంతకుముందు ఆడిన వాటికి 50 శాతం వెయిటేజీ ఇచ్చి ర్యాంకులను ఖరారు చేసింది. ఈ మార్పుల వల్ల ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. తాజా ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా 131 రేటింగ్ పాయింట్లతో అగ్రస్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకోగా, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ దక్షిణాఫ్రికా 119 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. భారత్ 104 పాయింట్లతో మూడో స్థానాన్ని కైవసం చేసుకోగా, ఇంగ్లండ్ 102 పాయింట్లతో నాలుగో స్థానానికి పరిమితమైంది. గతంలో న్యూజిలాండ్, సౌతాఫ్రికాలపై సాధించిన విజయాలు, పాకిస్థాన్‌పై సిరీస్ స్వీప్ ఫలితాల ప్రాధాన్యం తగ్గడంతో ఇంగ్లండ్ ర్యాంకు పడిపోయింది.అయితే, వార్షిక ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్నప్పటికీ, ప్రస్తుత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) 2025-27 సీజన్ పట్టికలో భారత్ ఆరో స్థానంలో కొనసాగుతుండటం గమనార్హం. స్వదేశంలో సౌతాఫ్రికాతో, ఆస్ట్రేలియా గడ్డపై బోర్డర్-గవాస్కర్ ట్రోఫీని కోల్పోవడంతో భారత్ ప్రస్తుతం 48.15 పర్సంటైల్ ఆఫ్ పాయింట్స్ (పీసీటీ)తో వెనుకబడింది. ఈ డబ్ల్యూటీసీ పట్టికలో ఆస్ట్రేలియా (87.50 పీసీటీ), న్యూజిలాండ్ (77.78 పీసీటీ) తొలి రెండు స్థానాల్లో ఉన్నాయి.ఇక ఇతర జట్లలో, పాకిస్థాన్ శ్రీలంకను అధిగమించగా, తగినన్ని టెస్టులు ఆడనందున ఐర్లాండ్ ర్యాంకింగ్స్ నుంచి వైదొలిగింది.




# జైపూర్‌లో ఢిల్లీతో ఢీ: టాస్ నెగ్గిన రాయల్స్... స్టార్క్ పునరాగమనం

**ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్**

**తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్న కెప్టెన్ రియాన్ పరాగ్**

**వికెట్ పొడిగా ఉందని, రెండో ఇన్నింగ్స్‌లో నెమ్మదించే అవకాశం ఉందని అంచనా**

**మూడు మార్పులతో బరిలోకి దిగుతున్న ఢిల్లీ క్యాపిటల్స్**

**ఛేజింగ్ చేయడం సంతోషంగా ఉందన్న ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్**




ఐపీఎల్ లో నేడు ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచింది. జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరుగుతున్న ఈ పోరులో రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ తొలుత బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ పిచ్ కాస్త పొడిగా ఉందని, రెండో ఇన్నింగ్స్‌లో నెమ్మదించే అవకాశం ఉన్నందున ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్నట్లు తెలిపాడు. జట్టులో రవి బిష్ణోయ్, శుభమ్ దూబే తుది జట్టులోకి వచ్చినట్లు వెల్లడించాడు.మరోవైపు, ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ, తాము ఛేజింగ్ చేయడానికే సిద్ధంగా ఉన్నామని చెప్పాడు. జట్టులో మూడు మార్పులు చేసినట్లు తెలిపాడు. ఈ మ్యాచ్ తో మిచెల్ స్టార్క్ పునరాగమనం చేస్తున్నాడు. పతుమ్ నిస్సంక, అశుతోష్ శర్మ కూడా జట్టులోకి రాగా.. డేవిడ్ మిల్లర్‌కు విశ్రాంతినిచ్చినట్లు వివరించాడు. తిరిగి గాడిలో పడాలంటే సానుకూల దృక్పథంతో ఆడటం చాలా ముఖ్యమని పేర్కొన్నాడు.

రాజస్థాన్ రాయల్స్

యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్ (కెప్టెన్), డొనోవాన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, శుభమ్ దూబే, జోఫ్రా ఆర్చర్, రవి బిష్ణోయ్, నాంద్రే బర్గర్, బ్రిజేష్ శర్మ.

ఢిల్లీ క్యాపిటల్స్

కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), పతుమ్ నిస్సంక, నితీశ్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, అక్షర్ పటేల్ (కెప్టెన్), అశుతోష్ శర్మ, కైల్ జేమీసన్, మిచెల్ స్టార్క్, కుల్దీప్ యాదవ్, టి. నటరాజన్.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్:

రాజస్థాన్ రాయల్స్: ఆడమ్ మిల్నే, దసున్ షనక, రవి సింగ్, యశ్ రాజ్ పూంజా, తుషార్ దేశ్‌పాండే.

ఢిల్లీ క్యాపిటల్స్: డేవిడ్ మిల్లర్, విప్రాజ్ నిగమ్, కరుణ్ నాయర్, అభిషేక్ పోరెల్, అకిబ్ నబీ దార్.

# సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్ లోకి అండర్-19 వరల్డ్ కప్ హీరో

ఐపీఎల్ 2026 సీజన్‌లో అద్భుత ప్రదర్శనతో దూసుకెళుతున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) జట్టులో మరో మార్పు చోటుచేసుకుంది. గాయం కారణంగా పేసర్ శివమ్ మావి ఈ సీజన్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో యువ ఆల్‌రౌండర్ ఆర్ఎస్ అంబరీష్‌ను రీప్లేస్‌మెంట్‌గా తీసుకున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. గజ్జల్లో గాయంతో మావి టోర్నీ నుంచి వైదొలగగా, రూ.30 లక్షలకు అంబరీష్‌ను జట్టులోకి తీసుకున్నట్లు ఐపీఎల్ నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.చెన్నైకి చెందిన అంబరీష్, ఈ ఏడాది జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. కుడిచేతి వాటం మీడియం పేసర్, ఎడమచేతి వాటం బ్యాటర్ అయిన అంబరీష్, ఆ టోర్నీలో 11 వికెట్లు పడగొట్టి భారత్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. బ్యాట్‌తో, బంతితో రాణించగల సత్తా ఉండటంతో అతడిని భవిష్యత్ స్టార్‌గా పరిగణిస్తున్నారు.ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ జట్టును గాయాల సమస్య వెంటాడుతోంది. ఇప్పటికే పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసేందుకు పలువురు ఆటగాళ్లను రీప్లేస్‌మెంట్‌గా తీసుకుంది. జాక్ ఎడ్వర్డ్స్ స్థానంలో డేవిడ్ పేన్‌ను, ఆ తర్వాత అతను గాయపడటంతో గెరాల్డ్ కోయెట్జీని తీసుకుంది. మరోవైపు, బ్రైడన్ కార్స్ గాయంతో దూరమవడంతో శ్రీలంక పేసర్ దిల్షాన్ మధుశంకను జట్టులోకి చేర్చుకుంది.ప్రస్తుతం సన్‌రైజర్స్ వరుసగా ఐదు మ్యాచ్‌లలో గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆదివారం నాడు ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో తలపడనుంది.



మన దునియా
RNI Number TTITTI /2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

# ‘కుక్కల రక్తం‘ విక్రయాలపై రేణు దేశాయ్ ఆగ్రహం!



**హైదరాబాద్ లో కుక్కల రక్తం విక్రయాల దందా**

**రక్తం అమ్మేవాడికంటే కొనేవాడిదే పెద్ద తప్పు అన్న రేణు**

**తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్య**

హైదరాబాద్ లో ఇటీవల వెలుగులోకి వచ్చిన కుక్కల రక్తం విక్రయాల ఉదంతం ఎంతో మంది మనసులను కలచివేసింది. మూగజీవాల పట్ల చూపుతున్న ఈ అమానుషత్వంపై నటి, సామాజిక కార్యకర్త రేణు దేశాయ్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశమయ్యాయి. కుక్కల రక్తం అక్రమ విక్రయాల దందాపై ఆమె తీవ్రంగా స్పందించారు. ఈ దారుణాలను చూస్తుంటే సమాజం ఎంతటి భయంకరమైన ‘కలికాలం‘లో ఉందో అర్థమవుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.“మనుషులనే కిడ్నాప్ చేసి కిడ్నీలు అమ్మేసే కఠిన హృదయులు ఉన్న చోట, నోరులేని కుక్కలను వదులుతారని ఎలా అనుకుంటాం?“ అని ఆమె ప్రశ్నించారు. రక్తం అమ్మేవాడి కంటే కొనేవాడిదే పెద్ద తప్పని ఆమె అభిప్రాయపడ్డారు. ఆ రక్తం ఎక్కడి నుంచి వస్తోంది, ఎలా సేకరిస్తున్నారు అనే కనీస అవగాహన లేకుండా కొనడం వల్ల ఇలాంటి అక్రమ దందాలకు ఊతం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు.తప్పు చేసిన వారు ప్రకృతి సిద్ధమైన శిక్ష నుంచి తప్పించుకోలేరని ఆమె పేర్కొన్నారు. “ప్రతి ఒక్కరూ కర్మ సిద్ధాంతాన్ని గుర్తుంచుకోవాలి. మనం చేసే ప్రతి తప్పుకు ఫలితం అనుభవించాల్సిందే. మనం చేసే కర్మ మనకు కచ్చితంగా తిరిగి వస్తుంది“ అని ఆమె హెచ్చరించారు.


# క్రమశిక్షణ లేదు.. ఒళ్లు బలిసి సినిమాలు తీస్తున్నారు: రవిబాబు

**గతంలో రీల్ మీద సినిమా తీస్తున్నప్పుడు అందరూ అంకితభావంతో పని చేసేవారన్న రవిబాబు**

**ఇప్పుడు అంతా డిజిటల్ కావడంతో బాధ్యతారాహిత్యం పెరిగిందని విమర్శ**

**సమయానికి, డబ్బుకు విలువ లేకుండా పోయిందని వ్యాఖ్య**

టాలీవుడ్ నటుడు, దర్శకుడు రవిబాబు తన తాజా చిత్రం ‘రేజర్’ విడుదల సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు పరిశ్రమలో పెను సంచలనంగా మారాయి. మే 8న తన తండ్రి చలపతిరావు జయంతి సందర్భంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్న తరుణంలో, ఆయన చేసిన విమర్శలు చర్చనీయాంశమయ్యాయి.ప్రస్తుత సినిమా నిర్మాణ విధానంపై రవిబాబు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డిజిటల్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఇండస్ట్రీలో క్రమశిక్షణ కరవైందని ఆయన ఆరోపించారు. గతంలో ఫిల్మ్ (రీల్) మీద షూటింగ్ చేసేటప్పుడు ప్రతి అడుగు ఎంతో ఖరీదైనదని, అందుకే నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతో అంకితభావంతో పనిచేసేవారని రవిబాబు గుర్తు చేశారు. కానీ ఇప్పుడు అంతా డిజిటల్ కావడంతో బాధ్యతారాహిత్యం పెరిగిందని ఆయన మండిపడ్డారు.“ఇప్పుడు చిప్ తీయడం, డేటా తుడిచేయడం సులభమైపోయింది. దీనివల్ల సమయానికి, డబ్బుకి విలువ లేకుండా పోయింది. సరైన ప్రొడక్షన్ ప్లానింగ్ ఉండటం లేదు. నిజం చెప్పాలంటే, ఇప్పుడు సినిమాలు తీసేవాళ్ళు ఒళ్ళు బలిసి తీస్తున్నారు“ అని ఆయన చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి.రవిబాబు వాడిన ‘ఒళ్ళు బలిసి’ అనే పదంపై సోషల్ మీడియాలో యుద్ధం మొదలైంది. నేటి తరం స్టార్ హీరోలను, టెక్నీషియన్లను ఉద్దేశించి ఇలాంటి పదజాలం వాడటం సరికాదని పలువురు నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ‘రేజర్’ సినిమాను బహిష్కరించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తున్నాయి.మరోవైపు, రవిబాబు వ్యాఖ్యల్లో వాస్తవం ఉందని కొందరు సమర్థిస్తున్నారు. విచ్చలవిడిగా బడ్జెట్ పెంచేస్తూ, క్రమశిక్షణ లేకుండా షూటింగ్‌లు చేయడం వల్ల నిర్మాతలు రోడ్డున పడుతున్నారని, ఆయన అన్నది పచ్చి నిజమని వారు వాదిస్తున్నారు.





# అషురెడ్డి కేసు.. మీడియాకు, కంటెంట్ క్రియేటర్లకు హైకోర్టు కీలక ఆదేశాలు

**కొన్ని రోజులుగా వివాదంలో చిక్కుకున్న అషురెడ్డి**

**అషుకు సంబంధించిన నిరాధార వార్తలను ప్రసారం చేయవద్దన్న హైకోర్టు**

**అషు ప్రైవసీని గౌరవించాలన్న న్యాయస్థానం**

సినీ నటి అషురెడ్డి చుట్టూ గత కొద్దిరోజులుగా నెలకొన్న వివాదంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు ఆమెకు పెద్ద ఊరటనిచ్చింది. సోషల్ మీడియా, కొన్ని మీడియా సంస్థల్లో తనపై వస్తున్న కథనాలపై ఆమె న్యాయపోరాటం చేస్తూ, చివరకు కోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులను సాధించారు.హైదరాబాద్‌కు చెందిన ఎన్నారై ధర్మేంద్ర ఫిర్యాదుతో సీసీఎస్‌లో నమోదైన కేసు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది. ఈ తరుణంలో తన పరువుకు భంగం కలిగించేలా, తన వ్యక్తిగత జీవితంపై నిరాధారమైన వార్తలను ప్రచారం చేయకుండా ఆదేశించాలని అషురెడ్డి కోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో, అషురెడ్డికి సంబంధించిన నిరాధారమైన విషయాలను ప్రసారం చేయకూడదని తెలంగాణ హైకోర్టు మీడియాను, కంటెంట్ క్రియేటర్లను ఆదేశించింది. ఆమె ప్రైవసీని గౌరవించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం అషురెడ్డి ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక సుదీర్ఘ పోస్ట్ పెట్టారు. తనపై వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని, నిరాధారమైనవని ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రసారమైన అభ్యంతరకర పోస్టులను వెంటనే తొలగించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించి, ఇంకా తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన ప్రైవసీకి భంగం కలిగించవద్దని మీడియాను, నెటిజన్లను కోరుతూనే, తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com